'స్వచ్ఛదనం- పచ్చదనం'ను విజయవంతం చేయాలి

- జడ్పీ సీఈవో నర్మద
- జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు
- పాల్గొన్న ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

డోర్నకల్ : కార్యక్రమంపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్పీసీఈవో నర్మద

డోర్నకల్/కురవి/ నర్సింహులపేట/ బయ్యారం/ గార్ల/ చిన్నగూడూరు/ పెద్దవంగర/ నెల్లికుదురు/ దంతాలపల్లి, ఆగస్టు 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీ సీఈవో నర్మద అన్నారు. శనివారం డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన అవగామన సదస్సులో ఆమె మాట్లాడారు. ఐదు రోజులు కొనసాగే ఈ కార్యక్రమంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, డ్రైనేజీలు, పబ్లిక్ కార్యాలయాలను శుభ్రం చేయాలన్నారు. ఇందులో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలని, వారికి అవగాహన కల్పించేందుకు ప్లకార్డ్స్‌తో ర్యాలీలు నిర్వహించాలన్నారు. కాగా, సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఏఈవోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీపీలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తారని, పాఠశాలల్లో స్వచ్ఛదనం –పచ్చదనంపై వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో 'స్వచ్ఛదనం– పచ్చదనం'పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని, గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలను సైతం భాగస్వాములను చేయాలని

బయ్యారం: చెత్త బుట్టలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో కనకదుర్గ

సూచించారు. నెల్లికుదురులో మండల ప్రత్యేకాధికారి, జిల్లా ఉద్యానశాఖ అధికారి జినుగ మరియన్న రైతు వేదికలో సమావేశం నిర్వహించి మాట్లాడారు.

వార్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

డోర్నకల్: 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా మున్సిపాలిటీలోని ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో 'స్వచ్ఛదనం–పచ్చదనం' నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డులో కౌన్సిలర్‌తో పాటు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం– పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో కమిషనర్ రవీందర్ అధ్యక్షతన వార్డుల కౌన్సిలర్లతో నిర్వహించి సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డుల్లో ప్రత్యేక డ్రైవ్‌గా పారిశుధ్యం, తాగునీటి పైపుల లీకేజీలు, ఓపెన్ ప్లాట్లు క్లీన్ చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రతి వార్డులో మొక్కలు నాటే కార్యక్రమాలతో యాక్షన్‌ప్లాన్ ఉంటుందన్నారు.

5 నుంచి 9 వరకు కార్యక్రమాలు

తొర్రూరు: గ్రామాలు, మున్సిపాలిటీల్లోని వార్డుల్లో పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యంలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పీ శాంతికుమార్ సూచించారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పలు సూచనలు చేశారు. అన్ని వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని, ప్రతి నెల మూడో శనివారం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈనెల 5న ప్రారంభమై 6న తాగునీటి సరఫరా, ఇంకుడుగుంతల నిర్మాణం, 7న మురుగు కాల్వలు, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రంచేయడం, గుంతలను పూడ్చడం, 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధిక్కుకల దాడుల నివారణకు చర్యలు, 9న డ్రైడే, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం వంటివి చేపడుతామన్నారు. వార్డుల్లో కార్యక్రమాలను ప్రత్యేకాధికారులు పర్యవేక్షించి నివేదికలను కలెక్టర్‌కు సమర్పించాలన్నారు. కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. డాక్టర్ మానస, వెన్నల, మున్సిపల్ మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సూపర్‌వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

- ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్
- జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు, పలువురిపై కేసులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3: ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. శనివారం జిల్లాలోని మండలాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడు చేశారు. మొత్తం 272 లీటర్ల గుడుంబా, 50 కిలోల బెల్లం, 8,330 లీటర్ల చక్కెర పానకం స్వాధీనం చేసుకొని 29 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అన్ని మండలాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసుల నిఘా ఉంటుందని, తయారు చేసే వారికి గుడుంబా వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఎవరైనా గుడుంబా తయారు చేసిన, అమ్మిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం నూతన చట్టాలు, సైబర్ నేరాలు, అంబర్, గుట్కా కేసులు, అమలుచేసే శిక్షలను వివరించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

ఇనుగుర్తి/ డోర్నకల్/ బయ్యారం / కేసముద్రం/ దంతాలపల్లి/ పెద్దవంగర : ఇనుగుర్తి మండలంలోని మీట్యాతండా, మర్రికుంట తండాల్లో నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 3500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. గుడుంబా

గూడూరు: స్వాధీనం చేసుకున్న బెల్లం, గుడుంబా, సామగ్రిని చూపుతున్న పోలీసులు

తయారు చేసిన, అమ్మినా చట్టపరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది యాకస్వామి, కిరణ్, రమ పాల్గొన్నారు. డోర్నకల్ మండలంలోని టేకులతండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు చేసి 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్ రావు తెలిపారు. కానిస్టేబుల్ జావీద్, దేవీ పాల్గొన్నారు. బయ్యారం మండలంలోని కిష్టాపురంలో గార్ల సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడి చేశారు. 30 లీటర్ల గుడుంబా, 500 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్ల ఎస్సై తెలిపారు. కేసముద్రం మండలం కోరుకొండపల్లి శివారు మెగ్యాతండా, మహిమూద్‌పట్నం శివారు కాలనీ తండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు చేశారు. 20 లీటర్ల గుడుంబా, 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎస్సై మురళీధర్ రాజు తెలిపారు. దంతాలపల్లి మండలంలోని తూర్పుతండలో ఎస్సై రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 400 లీటర్ల బెల్లం పానం ధ్వంసం చేవారు. 13 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని లచ్చిరాం, నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి, బొత్తలతండా, బొమ్మకల్లు శివారులోని కండ్యాతండాలో దాడులు చేశారు. గుగలోత్ రాములు, ధరావత్ సేత్రాం నుంచి 30 కిలోల బెల్లం, 20కిలోల పటిక, 25 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి, 600 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. బాధ్యులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జీ ఉపేందర్ తెలిపారు.

వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

గూడూరు: చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సీఐ బాబురావు, ఎక్సైజ్ సీఐ భిక్షపతి అన్నారు. మండలంలోని ఎర్రకుంటతండా, సురేశ్‌నగర్‌లో సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 2వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 60 లీటర్ల గుడుంబాను సీజ్ చేసి, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సైలు నగేశ్, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్, గుడుంబా, పొగాకు ఉత్పత్తులు వాడొద్దని, ఎవరైనా విక్రయిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

మహిళలకు కనీస ఏర్పాట్లు చేయరా?

ఏపీఎంపై మహబూబాబాద్ ఎమ్మెల్యే ఆగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న ఎమెల్యే మురళీనాయక్

నెల్లికుదురు, ఆగస్టు 3: 'వార్షికోత్సవ సభలో మహిళలు కూర్చోడానికి కుర్చీలు కూడా వేయరా? అస్సలు ఇది సభయేనా?' అని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ మయూరి మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(ఏపీఎం)పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మయూరి సమాఖ్య భవనంలో శనివారం 15వ వార్షికోత్సవ మహాసభను సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. సభకు సమాఖ్య భవనం సరిపోకపోవడంతో మహిళలందరు నిలబడి ఉండడంతో ఏపీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసి సభను వాయిదా వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగా ఈ సభలో హాజరై మహిళలకు ఆర్థికాభివృద్ధిపై సూచనలిచ్చేందుకు వస్తే ఏపీఎం సభను చిన్న గదిలో ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం వరదయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సీఏలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యురాళ్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ప్రజారోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

గార్ల, ఆగస్టు 3: ప్రజారోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఎం మండల కార్యదర్శి కందుసూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం గార్లలోని సీహెచ్‌సీ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి మాట్లాడారు. సీహెచ్‌సీలో వైద్యుల కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 30 పడకల దవాఖాన ఉండి కడా ప్రభుత్వం వైద్యులను నియమించడంలో నిర్లక్ష్య దోరణి వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యాధికారి హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. హరినాయక్, సత్యవతి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, వీరభద్రం, మౌలానా, నాగరాజు, భిక్షం, కోటయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

గార్ల, ఆగస్టు 3: మండలంలోని గోపాలపురంలో ప్రజలు విషజ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సిబ్బంది వెంటనే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి గణేశ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ వద్ద ధర్నా చేయగా, ఆయన మాట్లాడారు. గొల్ల వెంకన్న, మట్టపల్లి వెంకన్న, కొండల్‌రావు, నర్సయ్య, మహేశ్, గోపి పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన ఉండాలి

నర్సింహులపేట, ఆగస్టు 3: వానకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రతలు తీసుకోవాలని ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్ అన్నారు. పొలంబాటలో భాగంగా శనివారం కొమ్ములవంచలో రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో లూజ్‌లైన్లు, విద్యుత్ స్తంభాలను సరిచేయించారు. మోటర్ స్టార్టర్లకు నాణ్యమైన తీగలు, ప్లాస్టిక్ డబ్బాలు వాడాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమస్య వసే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఏఈ ఆర్ పాండు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎం కిషన్, లైన్‌మెన్ మంగీలాల్, విద్యుత్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఈ మధుసూదన్

మోటర్లకు కెపాసిటర్లు అమర్చాలి : డీఈ విజయ్

కేసముద్రం: మోటర్లకు కెపాసిటర్లు అమర్చి విద్యుత్ వృథాను అరికట్టాలని మహబూబాబాద్ ట్రాన్స్‌కో డీఈ విజయ్ అన్నారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాటలో భాగంగా శనివారం విద్యుత్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఏడీ శ్రీనివాసులు, ఏఈలు శశిధర్, రత్నం, రాజు, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, రైతులు సింగంశెట్టి ఏకాంతం, భిక్షం, పాల శ్రీనివాస్, పెద్దగాని రవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌లో నేడు (ఆదివారం) కరెంట్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు ఆనుకున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు, మైనర్ రిపేర్లు చేసేందుకు పట్టణంలోని బందం బజార్, రామమందిరం, పులి గోపాల్‌రావునగర్‌లో ఉదయం 7 నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశాల కోసం ఈ నెల 12 వరకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డీ తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండో దఫా అప్లై చేసి సీట్లు రాని వారు, మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదని, కొత్తవారు మాత్రమే అప్లై చేయాలన్నారు. 14 ఏండ్లు నిండి పదో తరగతి పాసైన వారు వెబ్‌సైట్ ద్వారా ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలన్నారు.

'జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి'

చిన్నగూడూరు, ఆగస్టు 3: మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. చిన్నగూడూరులో సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. సంఘ నాయకులు రాజేశ్, సందీప్, సంపత్, సుధీర్, ప్రణయ్, మనోజ్ ఉన్నారు.

రేపు తొర్రూరులో ప్రజావాణి

తొర్రూరు, ఆగస్టు 3: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5న తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్డీవో నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని డివిజన్ స్థాయిలోని అన్ని మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల డివిజనల్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

మరిపెడ, ఆగస్టు 3: మండలంలోని విరారం శివారు బాల్యతండా పంచాయతీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శనివారం కరెంట్ షాక్‌తో దుక్కి టెద్దు మృతి చెందింది. బాధిత రైతు బోడ అమర్‌సింగ్ కథనం ప్రకారం.. ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తులో లేకపోవడంతో తీగలు కిందికి ఉన్నాయని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. రూ.80వేల విలువైన ఎద్దు మృతి చెందిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3: ఆడ పిల్లలకు చట్టం అండగా ఉంటుందని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

'హాస్టల్‌కు దారి ఏర్పాటు చేయాలి'

నర్సింహులపేట, ఆగస్టు 3: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌కు దారి సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం హాస్టల్ విద్యార్థులతో కలిసి ధర్నా చేసి అనంతరం ఆయన మాట్లాడారు. వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారి నుంచి హాస్టల్ వరకు ఉన్న మట్టి దారి వర్షాలకు బురదమయంగా మారడంతో నడవలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు నేటికీ కాస్మొటిక్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఉన్నతాధికారులు హాస్టల్ సమస్యలు పరిష్కరించాలన్నారు. సంఘ నాయకులు వైభవ్, తేజ, అనిల్, భువనేశ్వర్, సింహాద్రి, నరేందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బయ్యారం, ఆగస్ట్ 3: బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ మురళీ కృష్ణ నాయనమ్మ లక్ష్మి ఇటీవల మృతి చెందగా, శనివారం మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సత్యనారాయణ, శ్రీను ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

బయ్యారం, ఆగస్టు 3: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సురేశ్, లోకేశ్, రహీం, మహేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్బరి సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న

నెల్లికుదురు/ మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 3: పంటమర్పిడిలో భాగంగా మల్బరి సాగు చేస్తే అధిక లాబాలు పొందవచ్చని, ప్రతినెలా స్థిరాదాయం వస్తుందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. పట్టుపరిశ్ర, అయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారులతో శనివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయిల్‌ఫెడ్ అధికారులతో కలిసి మల్బరీ సాగు చేసిన పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా మల్బరి సాగుపై విస్తృతంగా ప్రచారం చేయాలని, దీంతో అధిక లాభాలు వస్తాయన్నారు. ఉద్యాన పంటలతో రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందని, జిల్లాలోని రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. రైతులు సరస్వతి, జనార్దన్, మండల అధికారి డీ రాజయ్య, వెంకన్న, అయిల్‌ఫెడ్ అధికారి మమత, అశోక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మల్బరి పంటను పరిశీస్తున్న మరియన్న

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు జడ్జి సరిత

చిన్నగూడూరు, ఆగస్టు 3: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మండల న్యాయసేవా సంస్థ చైర్మన్ (తొర్రూరు జడ్జి) మట్ట సరిత అన్నారు. శనివారం చిన్నగూడూరు దాశరథి ప్రాంగణంలో రైతు విజ్ఞాన సదస్సులో రైతు సంక్షేమం, వ్యవసాయ చట్టాలు, బెనిఫిట్స్, ఉచిత న్యా య సలహాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తింపు పొందిన షాపుల్లోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనాలని, రషీదు తప్పక తీసుకోవాలన్నారు. వాట్సాప్ లింకులను ఓపెన్ చేయొద్దని, భూ సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులతో మోసపోయిన రైతులు కన్యూమర్ ఫోరంలో కేసు వేస్తే నష్టపరిహారం పొందవచ్చన్నారు. అనంతరం కాస్తూర్బాలో బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. ఎస్సై ఝాన్సీ, ఏవో వీరాసింగ్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జడ్జి సరిత

సైబర్ నేరాలపై డీఎస్పీ అవగాహన

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. శనివారం పట్టణంలోని గాదె రుక్మారెడ్డి పాఠశాలలో నేరాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్లు కృష్ణ మూర్తి, క్రైమ్ బ్రాంచ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సునంద పాల్గొన్నారు.

గూడూరు టౌన్ ఆటోయూనియన్ కమిటీ

గూడూరు, ఆగస్టు 3: గూడూరు పట్టణ ఆటో యూనియన్ కమిటీని శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ మండల అధ్యక్షుడు తంగళ్లపల్లి కృష్ణ తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పొన్నం నర్సయ్య, అధ్యక్షుడిగా దుర్గాల సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా దూకుంట్ల సాంబ య్య, నర్సింమచారి, ప్రధాన కార్యదర్శిగా తొగరు ఎల్లయ్య, సహాయ కార్యదర్శులుగా ఆషీద్, తూళ్ల కృష్ణ, కోశాధికారిగా శీలం యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా పాషా, నగేశ్, యాకూబ్, మోయిన్ ఎన్నికయ్యారని మండల అధ్యక్షుడు తెలిపారు.

సోమశేఖర్ ఎల్లయ్య

బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడిగా మోతీలాల్

గూడూరు, ఆగస్టు 3: బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన వాంకుడోత్ మోతీలాల్‌నాయక్‌ను ఎంపికచేసినట్లు శాఖ రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మోతీలాల్ గతంలో గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, పార్టీ మండల అధ్యక్షుడిగా, గిరిజన హక్కులపై పోరాడారన్నారు. తనను ఎంపిక చేసినందుకు మోతీలాల్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మోతీలాల్

వైన్ షాప్‌లో చోరీ

గార్ల, ఆగస్టు 3: మండల కేంద్రంలోని డోర్నకల్ రోడ్డులో ఉన్న శ్రీరామ వైన్స్‌లో శనివారం చోరీ జరిగినట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి రూ.3వేల నగదు, సీసీ కెమెరా డీవీఆర్‌బాక్స్, ట్యాబ్‌ను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు అర్వపల్లి శివ తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

లక్కీడ్రా తీస్తున్న డీఎం పద్మావతి, సిబ్బంది

లగ్జరీ బస్సు ఎక్కండి.. బహుమతి పొందండి : డీఎం పద్మావతి

తొర్రూరు, ఆగస్టు 3: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు ప్రత్యేక బహుమతులు ఇస్తున్నామని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని బస్టాండ్‌లో శనివారం ఆర్టీసీ లక్కీడ్రా తీసి మాట్లాడారు. ఆర్టీసీ డీలక్స్